616) సాళంగనాట

ప॥ చేకొని కొలువరో శ్రీనరసింహము। శ్రీకరమగు నిదె శ్రీనరసింహము॥

చ॥ వెడలేటివూర్పులు వేడిమి చల్లీ। చిడిముడికోపపు శ్రీనరసింహము।
గడగడవడ కేటిగండస్థలములు। జెడలు గదలిచీ శ్రీనరసింహము॥

చ॥ వంకరగోళ్ళవైపులు వెదకీ। చింతచూపులను శ్రీనరసింహము।
హుంకారముల నుదధులు గలచీ-। నంకెల శ్రీపతియగు నరసింహము॥

చ॥ వదనము దిప్పుచు వడి నసురమేను। చిద్రుపలు చేసెను శ్రీనరసింహము।
అదివో శ్రీవేంకటాద్రి యెక్కి యిటు। చెదరక నిలిచెను శ్రీనరసింహము॥